విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 26, జనవరి 2025

రెండు గడ్డివాముల దగ్ధం

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండల కేంద్రంలోని మీర్జాపురం రోడ్డు సమీపంలో మద్యం షాపు ఎదురుగా రెండు వరిగడ్డివాములు శనివారం దగ్ధమయ్యాయి. గ్రామానికి చెందిన నరసింహులు పశువుల మేత కోసం చుట్టాలు చుట్టిన వరిగడ్డి ని అవుకు మండలంలో కొనుగోలు రెండు గడ్డివాములుగా ఖాళీ స్థలంలో ఏర్పరచుకున్నాడు. వరిగడ్డి చుట్టలను దాదాపు రూ.40 వేలకు కొనుగోలు చేసి వాములు వేసాడు. వాముల ఎదురుగా మద్యం షాప్ ఉండడంతో పాటు సమీపంలో దట్టంగా అలుముకున్న కంపచెట్లు ఉండడంతో మద్యం ప్రియులు మద్యాన్ని తెచ్చుకుని తాగుతూ అగ్గితో ఉన్న సిగరెట్లు అక్కడే వేయడంతోనే వాములకు మంటలు వ్యాపించి బూడిద అయినట్లు బాధితుడు తెలిపారు. రాంకో నుండి అగ్నిమాపక కేంద్రం వచ్చి మంటలను ఇతర గడ్డి వాములకు వ్యాపించకుండా అదుపు వేశాయి. రూ.70 వేల వరకు నష్టం వాటిల్లినట్లు బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు.

లక్ష్మీ నగర్‌లో సీసీ రోడ్డు ప్రారంభం

విశాలాంధ్ర - వెలుగోడు : పట్టణంలోని లక్ష్మీ నగర్‌లో ఆర్టీవో ఏజెంట్ షఫీవుల్లా ఇంటి వెనుక నుంచి లక్ష్మీ నగర్ రోడ్డు వరకు సిమెంటు రోడ్డు నిర్మాణం కొరకు టిడిపి నాయకులు భూమి పూజ చేశారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ.10 లక్షల నిధులతో ఈ పనులను ప్రారంభించినట్లు పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు శేషిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఖలీలుల్లా ఖాన్, మాజీ సర్పంచ్ అబ్దుల్ కలాం టిడిపి నాయకులు పాలశంకర్రెడ్డి, వెంకటరమణ, రఘు స్వామి రెడ్డి, భూపాల్ చౌదరి సద్దాం ఇంజనీరింగ్ అసిస్టెంట్ జములయ్య పాల్గొన్నారు.

బెట్టింగ్ యాప్‌లో రూ.13 లక్షలు పోగొట్టుకున్న యువకుడు

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్: పట్టణంలోని బజాజ్ ఫైనాన్స్ లో జాబ్ చేస్తున్న నిరంజన్ అనే యువకుడు బెట్టింగ్ యాప్‌లో రూ.13 లక్షలు పోగొట్టుకోవడంతో తాను సూసైడ్ చేసుకుంటున్నానంటూ 6 పేజీల లెటర్ రాసి మొబైల్ ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకొని కనిపించకుండా పోయాడు. దీంతో కుటుంబ సభ్యుల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో ఫిర్యాదు చేశారు. పోలీసులు మిస్సింగ్ కేసుగా నమోదు చేసుకొని, నిరంజన్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

అధిక ధరలకు విక్రయిస్తే లైసెన్సు రద్దు

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్: మండలంలోని ఎరువులు దుకాణాలలో సహాయ వ్యవసాయ సంచాలకులు బి.ఆంజనేయ ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారి డి.విష్ణువర్ధన్ రెడ్డి ఆకస్మిక తనిఖీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో 97 మెట్రిక్ టన్నులు యూరియా అందుబాటులో ఉందని, రైతులు ఆందోళన చెందవద్దని తెలిపారు. ఎరువులు ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువ అమ్మితే లైసెన్సు రద్దు చేస్తామని తెలిపారు. ఈ తనిఖీల్లో భాగంగా జీఎంఆర్ అగ్రో ట్రేడర్స్, మధు ట్రేడేర్స్, వసుందర ఫెర్టీలేజర్ అండ్ పెస్టిసైడ్స్ దుకాణాలలో తనికి చేశారు.

ఇంచార్జీ ఎంఈవోగా వీర రాఘవయ్య

విశాలాంధ్ర - రుద్రవరం: మండల ఇంచార్జ్ ఎంఈఓగా వీర రాఘవయ్య శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ ఎంఈఓ గావిధులు నిర్వహిస్తున్న అధికారి బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో పాణ్యం ఎంఈఓగా విధులు నిర్వహిస్తున్న కోటయ్యను ఇంచార్జీగా అధికారులు నియమించారు. ప్రస్తుతం ఆళ్లగడ్డలోని ఎద్దుల పాపమ్మ పెద్ద మద్దిలేటి ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తున్న వీరరాఘవయ్యకు ఎంఈఓగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

పాఠశాలకు కుళాయిల విరాళం

విశాలాంధ్ర - చాగలమర్రి : పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం పూర్వ విద్యార్థులు కుళాయిలను విరాళంగా ఇచ్చారు. స్థానిక పాఠశాలలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థి కాసా చంద్రశేఖర్రెడ్డి రూ.10వేలు, స్థానిక పాఠశాలలోని గణిత ఉపాధ్యాయులు రవీంద్రారెడ్డి రూ.10వేలు వెచ్చించి విద్యార్థులకు నీరు తాగేకుందుకు కుళాయిలను ఏర్పాటు చేశారు. వీటిని పాఠశాల ఎస్ఎంసీ ఛైర్మన్ జలా గౌస్,నాలుగవ ఎంపిటిసి టిడిపి ఇన్‌చార్జ్ జెట్టినాగరాజులు శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఐడీకే శాస్త్రి, ఉపాధ్యాయులు మహబూబ్ బాషా, సురేషప్ప, టిడిపి నాయకులు సురేష్, సాయిలు పాల్గొన్నారు.

బంగారు పతకం సాధించిన ప్రజ్ఞ విద్యార్థి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : మహారాష్ట్రలోని దేవ్ గ్రామ్ నార్కెట్ నాగపూర్‌లో ఈనెల 17వ తేదీ నుంచి 21వ తేదీ వరకు జరిగిన 69వ జూనియర్ నేషనల్ బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ పోటీలలో పట్టణానికి చెందిన ప్రజ్ఞా డిగ్రీ కళాశాల విద్యార్థి గురు తేజ బంగారు పతకం సాధించాడు.. అహోబిలం గ్రామానికి చెందిన గురు తేజ కళాశాలలో పిడి బాబు శిక్షణలో జాతీయస్థాయిలో మంచి ప్రతిభ కనబరిచాడు.. పాఠశాల శిక్షణలో అహోబిలం పిడి ధర్మరాజు సహాయపడ్డారు. శనివారం పట్టణంలోని ప్రజ్ఞ డిగ్రీ కళాశాలలో అభినందన సభ ఏర్పాటు చేశారు.. గురుతేజను ప్రజ్ఞ విద్యాసంస్థల చైర్ పర్సన్ హేమలత రెడ్డి, గౌరవాధ్యక్షులు ప్రజ్ఞా నరసింహారెడ్డిలు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శివరామిరెడ్డి, పీడీలు శ్రీనివాసరెడ్డి, బాబు తదితరులు పాల్గొన్నారు.

బైక్ ర్యాలీని జయప్రదం చేయండి

విశాలాంధ్ర - నంద్యాల అర్బన్: నేడు ఏఐటియుసి ఆధ్వర్యంలో నిర్వహించే బైక్ ర్యాలీని జయప్రదం చేయాలని నంద్యాల పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బైక్ ర్యాలీని నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రభుత్వ రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలను రద్దు చేయాలని నాలుగు లేబర్ కోడ్ లను రద్దుచేసి ఏప్రిల్ నుండి అమలు చేయదలచిన లేబర్ కోడ్‌లను నిలిపివేయాలని కోరుతూ నంద్యాల సీపీఐ కార్యాలయం నుంచి బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ బైక్ ర్యాలీలో పెద్ద ఎత్తున కార్మికులు కర్షకులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

అధికారులు అలసత్వం వీడనాడాలి : మంత్రి

విశాలాంధ్ర-అవుకు: ప్రజా సమస్యలు పరిష్కరించడంలో అధికారులు అలసత్వం వీడాలి అని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సమావేశంలో తహసిల్దార్ మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వము రైతుల భూ సమస్యల పరిష్కారం కోసం నిర్వహించిన రెవెన్యూ గ్రామ సభల ద్వారా రైతుల నుంచి 650 అర్జీలు అందగా అందులో దాదాపు 600 అర్జీలను పరిష్కరించామని అన్నారు. వ్యవసాయ అధికారి అబ్దుల్ హక్ మాట్లాడుతూ రబీ సీజన్లో 4901 హెక్టార్లలో వివిధ పంటలు రైతులు సాగు చేస్తున్నారని అన్నారు. ఈ సీజన్లో సాధారణ వర్షపాతం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయిందని అన్నారు. రైతులకు కావాల్సిన యూరియా మరియు అన్ని రకాల ఎరువులు రైతు సేవ కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయని అన్నారు. పంచాయతీరాజ్ డిఈ నాగ శ్రీనివాసులు మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లో3.50 కోట్లతో నూతనంగా సిసి రోడ్లు నిర్మిస్తున్నామని ఇప్పటికే 90 శాతం పనులు పూర్తి అయ్యాయని అన్నారు. మండల విద్యాధికారి శ్రీధర్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో 27 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు సభ దృష్టికి తీసుకువచ్చారు. ట్రాన్స్కో ఏడి సతీష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు 9 గంటల నాణ్యమైన విద్యుత్ ను అందిస్తున్నామని అన్నారు వాణిజ్య దుకాణాలకు స్మార్ట్ మీటర్ ను అమర్చే ప్రక్రియ పూర్తి కావచ్చిందని అన్నారు. అనంతరం సభను ఉద్దేశించి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని అన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ప్రభుత్వము విద్య వైద్యం వ్యవసాయ రంగాలపై ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు. బనగానపల్లె నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో తాగునీటి సమస్య పరిష్కారం కోసం రూ.530 కోట్లతో ప్రణాళికలు రూపొందించామని అన్నారు. సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి వెంగన్న, ఎస్ ఆర్ బి సి ఈఈ సురేష్ బాబు, డాక్టర్లు అభినయ్, యమున, ఎంఈఓ 2 వెంకటేశ్వర రెడ్డి, ట్రాన్స్కో ఈ పకీరయ్య, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ కిరణ్ బాబు, పశు వైద్యాధికారి భారతీదేవి,హౌసింగ్ ఏఈ కృష్ణారెడ్డి, ఐసిడిఎస్ సిడిపిఓ ఉమామహేశ్వరమ్మ, ఐసిడిఎస్ సూపర్వైజర్లు శివమ్మ, పావని,ఎంపీటీసీలు,సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల పంపిణీలో నిర్లక్ష్యం చేస్తే ఆందోళన తప్పదు : సీపీఐ

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా: ఇల్లు లేని నిరుపేదలకు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు మేరకు తక్షణమే గృహాలు మంజూరు కాక మునుపే నిరుపేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేసి న్యాయం చేయాలని లేని పక్షంలో ఆందోళన తప్పదని సీపీఐ జిల్లా నాయకులు ఎం.రమేష్ బాబు అన్నారు. మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో శనివారం సిపిఐ నాయకులతో కలసి విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుపేదలైన ప్రజలకు ఇళ్ల స్థలాలు కావాలని అనేక పోరాటాలు నిర్వహిస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం స్పందించడంలో విఫలం చెందుతుందన్నారు. 80 బన్నూరు, చాబోలు, సిద్దేశ్వరం గ్రామ గిరిజనులకు దళితులకు ఇళ్ల స్థలాలు జూపాడుబంగ్లా మండల కేంద్రంలో కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాలు కల్పించలేని పక్షంలో తహశీల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. సిపిఐ,ఎపిజిఎస్ నాయకులు మక్బుల్ బాష, పుల్లయ్య, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాన్ని సందర్శించిన ఎమ్పీడీవో

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల పరిధిలోని కోటపాడు గ్రామంలోని గ్రామ వార్డు సచివాలయాన్ని ఎంపిడిఓ సి.శివ మల్లేశ్వరప్ప శనివారం సందర్శించారు. పలు రికార్డులను, రిజిస్టర్ లను పరిశీలించారు. గ్రామంలోని నీటి వనరులను అడిగి తెలుసుకోని వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా జాగ్రత్త వహించాలని సకాలంలో విధులకు హాజరై ప్రభుత్వం ఆదేశించిన సర్వేలను ఎటువంటి మిస్టేక్‌లు లేకుండా పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులైన ప్రతి లబ్ధిదారులకు పథకాలను అందజేసేల సర్వే ఉండాలని తెలియజేశారు. స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో బాగంగా నివాస ప్రాంత పరిసరాల ఎక్కువ కాలం నీటి నిలువలు లేకుండా డెంగ్యూ మలేరియా దోమలు ప్రబలకుండా ఉత్పత్తి కాకుండా గ్రామస్తులకు పరిసరాల పరిశుభ్రత గురించి తెలియజేయాలని ఎంపీడీవో సి.శివ మల్లేశ్వరప్ప ఆదేశించారు.0 నుండి 6 ఏళ్లలోపు చిన్నారులకు ఆధార్ దిగేలా ప్రోత్సహించాలని సచివాలయ సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మనోహర్, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

ఈరన్న హత్య దారుణం : ఏపీవో

విశాలాంధ్ర - రుద్రవరం: ఆలూరు మండలం అరికెర గ్రామం ఉపాధి హామీ పథకం లో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ ఈరన్న ను హత్య చేయడం దారుణమైన సంఘటనని మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ఏపీఓ ప్రతాప్, ఈసీ సుబ్బన్నలు అన్నారు. శుక్రవారం మండల మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఫీల్డ్ అసిస్టెంట్ ఈరన్న హత్యకు నిరసనగా మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూమహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకము లో పని చేస్తున్న సిబ్బందిపై దాడులు జరగడం, ఆలూరు మండలం అరికెర గ్రామము క్షేత్ర సహాయకున్ని హత్య చేయడం సరైంది కాదన్నారు. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ఉండాలని సంబంధిత వ్యక్తులపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. టెక్నికల్ అసిస్టెంట్లు నాగేంద్ర, రామచంద్ర రెడ్డి, సురేష్ బాబు, హరిబాబు, ఫీల్డ్ అసిస్టెంట్ లింకన్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యత ప్రమాణాలతో రోడ్ల మరమ్మతులు

విశాలాంధ్ర - బనగానపల్లె: రాష్ట్రంలో గుంతలు రహిత రహదారులు పనులు చివరి దశకు చేరాయిని రోడ్డు భవనాల శాఖ ఎస్ఈ మహేశ్వర్ రెడ్డి తెలిపారు. పట్టణాల్లోని రోడ్లు భవనాల శాఖ కార్యాలయంలో పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఈ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రోడ్డు మరమత్తుల కార్యక్రమం చేపట్టిందన్నారు. రోడ్ల మరమ్మత్తులను 100 శాతం నాణ్యతతో చేస్తున్నట్లు తెలిపారు. రోడ్డు భవనాలు శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ప్రతివారం పనులను పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.ఇందులో భాగంగా రాష్ట్రంలో నంద్యాల జిల్లా 97 శాతం పనులు పూర్తిచేసి రాష్ట్రం లో మొదటి స్థానం నిలిచిందన్నారు. చివరి స్థానం ఏలూరు జిల్లా నిలిచిందన్నారు. ఏలూరు జిల్లాలో వర్షాలు అధికంగా పడడం వలన కొద్దిగా పనులు ఆలస్యమైందని తెలిపారు. కాంట్రాక్టర్లు కూడా పది లక్షల లోపు వర్క్ చేసిన వారికి సంక్రాంతి నిధులు విడుదలైనట్లు తెలిపారు. రోడ్లు భవనాల శాఖ ఈఈ ఏవి శ్రీధర్ రెడ్డి, డి ఈ సునీల్ రెడ్డి, ఏఈ హుస్సేన్ బాష తదితరులు పాల్గొన్నారు.

ఎరుపు రంగు, స్పర్శలేని మచ్చలున్న వారిని గుర్తించండి

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్: నేషనల్ లెప్రసీ ఇరడికేషన్ ప్రోగ్రాం నందు ప్రతి ఒక్క ఆశ కార్యకర్త ఇంటింటికి వెళ్లి తెల్లని, ఎరుపు రంగు, స్పర్శ లేని మచ్చలు ఉన్నవారిని గుర్తించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రమునకు రేఫర్ చేయుచున్నారని జిల్లా న్యూక్లియస్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తేజస్విని, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ డివి రమణలు అన్నారు. లెప్రసీ సర్వే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బైర్లూటి ఆత్మకూరు, కొత్తపల్లి లో పర్యవేక్షించేందుకు నంద్యాల జిల్లా న్యూక్లియస్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తేజస్విని డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ డివీ రమణలు పర్యవేక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గోపాల్ డాక్టర్ సాజిదా ఫెర్దోస్, డాక్టర్ దీప నాగవేణి, సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ కల్లూరి పెద్ద మస్తానయ్య, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఖుద్దూస్, బిగ్ హెల్త్ సూపర్వైజర్ గుర్రప్ప, రమణమ్మ ఆరోగ్య కార్యకర్త సుబ్బలక్ష్మి, మల్లేశ్వరి, బయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

దౌలత్ ఖాన్ కుటుంబానికి న్యాయం చేయాలి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : కార్గిల్ వీరుడు,మాజీ సైనికులు దౌలత్ ఖాన్ కుటుంబానికి న్యాయం చేయాలని, మున్సిపల్ కమిషనర్, సిబ్బందిపై చర్యలు తీసుకొనే వరకు దశల వారీగా ఉద్యమం నిర్వహిస్తామని దౌలత్ ఖాన్ న్యాయ పోరాట కమిటీ నాయకులు పేర్కొన్నారు. నంద్యాల ఎస్డిపిఐ కార్యాలయంలో దౌలత్‌ఖాన్ న్యాయ పోరాట కమిటీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అబ్దుల్ సమద్ మాట్లాడుతూ కార్గిల్ వీరుడు దౌలత్ ఖాన్ మృతికి కారణమైన మున్సిపల్ అధికారులను వెంటనే విచారణ చేసి శిక్షించాలని, దౌలత్ ఖాన్ కుటుంబానికి ఆర్థిక సహాయం 50 లక్షలు ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని, దౌలత్ ఖాన్ కుటుంబంలో అర్హులైన ఒకరికి పర్మనెంట్ ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి జీవనో ఉపాధి కల్పించాలని డిమాండ్ చేసారు. ఎస్డిపిఐ నాయకులు ఫాజిల్ దేశాయ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతల మోహన్ రావ్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్,షేక్ కలాం, సోహెల్, కరీముల్లా, ఖాన్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైంది

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన ఓటు హక్కును ప్రతి ఓటరు సమర్థవంతంగా సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ పిలుపునిచ్చారు. శనివారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డిఆర్ఓ రామునాయక్, నంద్యాల, ఆత్మకూరు, డోన్ రెవెన్యూ డివిజనల్ అధికారులు విశ్వనాథ్, నాగజ్యోతి, నరసింహులు, డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైనదని, ఓటు హక్కును ప్రతి ఒక్కరు సమర్థవంతంగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన మన దేశంలో భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి సంవత్సరం జనవరి 25వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకుంటు న్నామన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, ఓటు హక్కుకు ఉన్న విలువను ఓటర్లు తెలుసుకొని ఓటు హక్కును వినియోగించు కోవాలని ప్రజలందరిచేత జాతీయ ఓటర్ల ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లాధికారులు, అన్ని నియోజకవర్గాల ఈఆర్వోలు, ఏఈఆర్ఓలు, పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

దొంగలంటూ గ్రామస్తుల అలజడి..

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలోని మిర్జాపురంలో చెత్త, ప్లాస్టిక్ కవర్లను సేకరించే మహిళలను చూసి దొంగలంటూ గ్రామస్తులు ఆందోళనకు గురయ్యారు. ప్లాస్టిక్ కవర్లు ఇతర వేస్టేజ్‌ని సేకరించే ఐదు మంది మహిళలు తమతో పాటు ఆటోను తీసుకువచ్చి శనివారం గ్రామానికి వచ్చారు. గ్రామంలోని వీధులలో వారు తిరుగుతూ ప్లాస్టిక్ కవర్లు, పనికిరాని వస్తువులను, వైర్లను సేకరించారు. ఆ మహిళలలోని ఒకరు ఇంటి బయట ఉన్న రూ.20వేల ఖరీదు చేసే గని కోత వైర్‌ను తీసుకొని ప్రధాన వీధిలోకి రావడంతో అక్కడ కొంత మంది గ్రామస్తులు గమనించారు. ఆమెను అడ్డుకునే ప్రయత్నం చేయగా ఆమె వైర్‌ను అక్కడే వదిలిపెట్టి పారిపోగా, మిగిలిన మహిళలను గ్రామస్తులు అడ్డుకొని పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఆటోతోపాటు మహిళలను పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

మురికి కాలువలో పసికందు లభ్యం

విశాలాంధ్ర- కోవెలకుంట్ల: పట్టణంలోని సంతపేటలో మిలిటరీ మద్దిలేటి ఇంటి సమీపంలో ఉన్న డ్రైనేజీ కాలువలో అప్పుడే పుట్టిన పసికందును గుర్తుతెలియని వాళ్లు పడేశారు. విషయం తెలుసుకున్న స్థానికులు పోలీసులకు సమాచారం అందజేశారు. పోలీసులు అక్కడికి చేరుకుని మురికి కాలు ఉన్న పసికందును బయటికి తీసి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న విక్కీ ఫౌండేషన్ అధినేత విక్కీ పసికందు అంత్యక్రియలు పూర్తి చేశారు.

సంక్షేమ పథకాలు అమలులో కూటమి ప్రభుత్వం విఫలం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమయిందని పిసిసి రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని ఎన్నికల్లో హామీలు గుప్పించి, ఇప్పుడు వాటిని అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, కరెంట్ బిల్లులు విపరీతంగా పెంచి పేద మధ్యతరగతి ప్రజల నడ్డి విడిచిందన్నారు. ఉచిత బస్సు, తల్లికి వందనం, నిరుద్యోగ భృతి, 18 ఏళ్లు దాటిన ప్రతి మహిళలకు 1500 రూపాయలు ఇస్తామన్న హామీల్లో ఇప్పటి వరకు స్పష్టత లేదన్నారు. ఈ హామీలు నెరవేర్చకపోతే రాష్ట్ర స్థాయిలో ఉద్యమాలు ధర్నాలు నిర్వహిస్తామన్నారు. పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య, నంద్యాల నియోజకవర్గ ఇన్చార్జి చాకలి పుల్లయ్య, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి మస్తాన్, అధికార ప్రతినిధి ఊకొట్టు వాసు, మైనార్టీ నాయకులు చబోలి సలాం, అహ్మద్ ఖాన్ పాల్గొన్నారు.

క్యూ కాంప్లెక్స్‌ను పరిశీలించిన ఈఓ

విశాలాంధ్ర - శ్రీశైలం: శ్రీశైల మహా క్షేత్రంలో ఫిబ్రవరి 19 నుండి మార్చి ఒకటి వరకు జరిగే బ్రహ్మోత్సవాల ఏర్పాట్లలో భాగంగా శనివారం ఈవో ఎం శ్రీనివాసరావు సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించి పలు సూచనలు ఇచ్చారు. శీఘ్ర, అతి శీఘ్రదర్శన కౌంటర్లను వేరువేరు చోట్ల ఏర్పాటు చేయాలని, ఉచిత క్యూ లైన్ రథశాల నుంచి ఏర్పాటు చేయటంతో పాటు వృద్ధులకు, దివ్యాంగులకు, చంటిపిల్లల తల్లులకు ప్రత్యేక క్యూ లైన్ క్యూలైన్లో ఎలాంటి తొక్కిసలాటలు జరగకుండా చూడాలన్నారు. ఇంజనీర్లు మురళి, బాలకృష్ణ, నరసింహారెడ్డి, ఏఈఓజి స్వాములు ఉన్నారు.

ఉత్తమ సహాయ ఎన్నికల అధికారిగా తహశీల్దార్

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఉత్తమ సహాయ ఎన్నికల అధికారిగా ఆళ్లగడ్డ తాహసిల్దార్ జ్యోతి రత్నకుమారి చీఫ్ సెక్రటరీ నుంచి అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ జ్యోతి రత్నకుమారి మాట్లాడుతూ అవార్డు అందుకోవడం నాపై మరింత బాధ్యత పెంచిందన్నారు. ప్రజలకు మరింత సేవలందిస్తామన్నారు. ఆళ్లగడ్డ తాసిల్దార్ అవార్డు అందుకోవడం పట్ల పలువురు రెవెన్యూ సిబ్బంది ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం

విశాలాంధ్ర-పాణ్యం: ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిదని, ఓటు హక్కును 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ నరేంద్రనాథ్ రెడ్డి అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని తహశీల్దార్ నరేంద్రనాథ్ రెడ్డి, శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎంవి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైనదని, మంచి నాయకుడిని ఎన్నుకున్నట్లయితే ప్రజాస్వామ్యబద్ధంగా పరిపాలించి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించగలరన్నారు.ఓటు హక్కు యొక్క ప్రాధాన్యతను,ఓటుని ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలని అనే అంశంపై వివరించి,ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. సీనియర్ ఓటర్లను,2024 సార్వత్రిక ఎన్నికల యందు ఉత్తమ సేవలందించిన వారిని సత్కరించడం జరిగింది. డిప్యూటీ తహశీల్దార్ శివశంకర్ రెడ్డి,వీఆర్వోలు,టిడిపి నాయకులు రంగరమేష్, సుభాన్, రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని భూమా అఖిలప్రియ అన్నారు. మండలంలోని ఓబులంపల్లె గ్రామంలో రూ. 40 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు టిడిపి నాయకులు, ఎన్నారై గౌరు రామ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చాక ఆళ్లగడ్డ తాలూకాలోని ఓబులంపల్లి, యాదవాడ గ్రామాలలో సిసి రోడ్లు ప్రారంభిస్తుంటే చాలా సంతోషంగా ఉందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎక్కడా లేని అభివృద్ధి ఇప్పుడు జరుగుతుంటే ప్రజలకు ప్రభుత్వంపై నమ్మకం కలుగుతుందన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు ప్రారంభించాలనే ఉద్దేశంతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులు ప్రతి మండలానికి రెండు కోట్లు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గౌరు రామకృష్ణారెడ్డి, పంచాయతీ రాజ్ డిఇ వెంకటరెడ్డి, వెంకటరామిరెడ్డి, శంకరయ్య, కౌన్సిలర్ హుస్సేన్ భాష, ఆళ్లగడ్డ టిడిపి మండల కన్వీనర్ శీలం హరికుమార్ రెడ్డి, చిన్న కందుకూరు మాధవరెడ్డి, బాలీశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

చంద్రబాబు అనుభవంతోనే రాష్ట్రం ముందు కెళుతోంది

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను సర్వనాశనం చేసి, ప్రకృతి సంపదను దోసుకెళ్లి ఖాళీ ఖజానాను అప్పగించిన సైతాన్ వైసీపీ జగన్ పాలనకు ప్రజలు చరమగీతం పాడారని, ఎంతో అనుభవం ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వల్లే మళ్ళీ రాష్ట్రం అభివృద్ధి పదంలో ముందు కెళుతుందని సీనియర్ టీడీపీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం నంద్యాల బొమ్మలసత్రంలోని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయంలో ప్రజల నుంచి బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి వినతి పత్రాలు స్వీకరించి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని చెప్పారు. ఈ సందర్భంగా బైరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో కొందరు చిల్లర దొంగల వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని, ప్రజలు తమ సమస్యలు తెలుపుకునేందుకు ప్రజా ప్రతినిధుల వద్దకు వస్తే వారికి సహాయం చేసేందుకు అక్రమాలకు పాల్పడుతున్నారని, ఇది మంచిది కాదన్నారు. ప్రజలు ఎంతో ఆశతో సీఎం చంద్రబాబుపై నమ్మకంతో అధికారం ఇచ్చారన్నారు. సీఎం చంద్రబాబుతో పాటు సీనియర్ మంత్రి ఎన్ఎండి ఫరూక్ లాంటి వారందరు, ఎంపీల కృషితో అస్తవ్యస్థమైన రాష్ట్రానికి ప్రత్యేక నిధులు కేంద్ర ప్రభుత్వం ద్వారా తెచ్చి ప్రజలకు భరోసా కల్పిస్తున్నారన్నారు. నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయంలో ఎంపీ శబరి, తాను జిల్లా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ అధికారుల ద్వారా దశలవారీగా ప్రజల వినతులకు పరిష్కారం చూపుతామని బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి హామీ ఇచ్చారు.

రైతు కుటుంబానికి అన్యాయం జరగదు : మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర - డోన్ రూరల్: రైతు కుటుంబానికి అన్యాయం జరగనివ్వమని మాజీ ఎంఎల్ఏ కోట్ల సుజాతమ్మ అన్నారు. స్థానిక మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ కందుల కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ యార్డ్ నందు ఏర్పాటు చేయడం శుభప్రదం అన్నారు. రాష్ట్రం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందని కందులకు కొనుగోలు కేంద్రం నుండి గిట్టుబాటు ధర అందిస్తామని అన్నారు. ఈ సదవకాశాన్ని రైతులందరూ సద్వినియోగపరుచుకోవాలని అలాగే వారి వివరాలను రైతు భరోసా కేంద్రంలో నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్కసాగరం లక్ష్మి రెడ్డి, అర్జున్ రెడ్డి, రాజారత్నం, శేష ఫణిగౌడ్, విజయ్ భట్టు, వలసల రామక్రిష్ణ,మార్క్ ఫెడ్ డైరక్టర్ హరినాథరెడ్డి, వ్యవసాయ అధికారి అశోక్ వర్ధన్ రెడ్డి,రాఘువేంద్ర రెడ్డి బిజెపి రమణ, జనసేన బ్రహ్మం తది తరులు పాల్గొన్నారు.

అంబులెన్స్అందజేత: ప్రభుత్వ ఆసుపత్రిలో అంబులెన్స్‌ను శనివారం మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ ప్రారంభించారు. రోగులకు సత్వర వైద్య సేవల కోసం వాహనాన్ని కమలాపురం సర్పంచ్ అర్జున్ రెడ్డి సొంత ఖర్చులతో సమకూర్చారు.ఈ అంబులెన్స్ సేవలు వినియోగించదలచుకున్న వారు డీజిల్, డ్రైవర్ కి బత్త మాత్రమే చెల్లిస్తే చాలు అన్నారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 26, జనవరి 2025

పేదల ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలి : సీపీఐ

విశాలాంధ్ర – ఆదోని : ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలో భాగంగా పేదలందరికీ పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు, నివాస స్థలాలు ఇచ్చి, రూ.5 లక్షలు సహాయం అందించాలని సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గిడ్డయ్య డిమాండ్ చేశారు. శనివారం ఏఐవైఎఫ్ కార్యాలయంలో పట్టణ సహాయ కార్యదర్శి లక్ష్మీనారాయణ అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గిడ్డయ్య మాట్లాడుతూ ఈ నెల 27వ తేదీ నుంచి ఫిబ్రవరి 9వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా ఇల్లు లేని వారి నుంచి పెద్ద ఎత్తున అర్జీలు స్వీకరిస్తామని, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం చేయాలని లేని పక్షంలో ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. గత వైసీపీ ప్రభుత్వం హయంలో పేదలకు గ్రామాల్లో ఒకటిన్నర సెంటు స్థలాల్లో సుదూర ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణాల కోసం కేవలం రూ .1.80 లక్షలు కేటాయించడం తప్పని ఆ ప్రభుత్వానికి హెచ్చరించిన పట్టించుకోలేదన్నారు. వైసీపీ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలు పట్టాలు నిరుపయోగంగా మారాయన్నారు. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు ఇస్తామని, ఒక్కొక్క ఇంటినిర్మాణానికి నాలుగు లక్షల చొప్పున ఇస్తామని గత ఎన్నికల సందర్భంగా చంద్రబాబు నాయుడు హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ప్రస్తుతం సిమెంటు ఇసుక, ఇటుక, ఇనుము, కంకర తదితర సామాగ్రి ధరలు పెరిగిన రీత్యా గృహ నిర్మాణానికి ఐదు లక్షలకు పెంచి మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి సుదర్శన్, జిల్లా సమితి సభ్యులు వీరేష్, విజయ్, ఏఐటీయూసీ నాయకులు ఓబి నాగరాజ్, షేక్షావలి, ఏఐవైఎఫ్ నాయకులు లింగప్ప, అంజిత్ గౌడ్, రమేష్, ఏఐఎస్ఎఫ్ నాయకులు శ్రీకాంత్, సిపిఐ నాయకులు నాగరాజు, సోమన్న శ్రీనివాసులు, బుజ్జి, రవి పార్టీ, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

పత్తి ఓబులయ్యను అరెస్టు చేయాలి : సీపీఐ

విశాలాంధ్ర – కర్నూలు : సీపీఐ నాయకులను దూషించిన పత్తి ఓబులయ్యను అరెస్టు చేయాలని ఆ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం సీపీఐ నగర సమితి ఆధ్వర్యంలో లలిత కళా సమితి ముందర ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమం నగర సహాయ కార్యదర్శి మహేష్ అధ్యక్షతన ధర్నా జరిగింది. ముఖ్య అతిథులుగా సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మునెప్ప, నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ సీపీఐ వందేళ్లలోకి అడుగు పెట్టిన సందర్భంగా శుక్రవారం సాయంత్రం లలిత కళా సమితిలో ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్య మండలి ఆధ్వర్యంలో కళాకారులను అభినందించే కార్యక్రమం లలిత కళా సమితిలో జరిగిందన్నారు. సినీ డైరెక్టర్ బాబ్జి ముఖ్య అతిథి హాజరయ్యారని, ఈ సందర్భంగాప్రోగ్రాం పూర్తవుతున్న సందర్భంగా డాన్స్ నృత్యం చేసిన అమ్మాయి కళ్ళు తిరిగి కింద పడిపోయిందన్నారు. ఈ సమయంలో లలిత కళా సమితి అధ్యక్షులు పత్తి ఓబులయ్య వచ్చి ప్రోగ్రాం నిర్వహిస్తున్న పార్టీ నాయకులను నానా దుర్భాషలాడటం జరిగిందన్నారు. ఎందుకు అలా మాట్లాడుతున్నారు అని అడిగిన పార్టీ నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డిని ఇష్టమొచ్చినట్లు బూతు మాటలు మాట్లాడటంతోపాటు కమ్యూనిస్టు పార్టీ నాయకులందరూ పనికిమాలిన నాయనలే, మీకు ఎప్పుడు కూడా హాలు ఇవ్వకూడదంటూ దూషించారన్నారు. గత 15 నుంచి 20 ఏళ్లుగా లలిత కళా సమితి సంస్థకు అధ్యక్షుడిగా ఉంటూ, సమితికి సంబంధించిన సుమారు 20 షాపుల నుండి వస్తున్న అద్దెల లెక్కలు చెప్పకుండా కాజేస్తున్నారని ఆరోపించారు. అక్రమంగా సంపాదించిన డబ్బుతో హైదరాబాదులో పెద్ద, పెద్ద భవంతులు కట్టుకున్నాడన్నారు. తక్షణమే అధ్యక్ష పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో పత్తి ఓబులయ్య పైన ఫిర్యాదు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శులు జి.చంద్రశేఖర్, డి.శ్రీనివాసరావు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి నాగరాజు, నగర కార్యవర్గ సభ్యులు బీసన్న, ఈశ్వర్, సోమన్న, ఏఐటీయూసీ ఆటో యూనియన్ నగర అధ్యక్ష, కార్యదర్శులు కిట్టు, రాము, ఈశ్వర్ రెడ్డి, గణేష నాగరాజు, నగర అధ్యక్షులు అభి, డప్పు కళాకారులు మాణిక్యం, బద్రి, శేషు, శీను, మల్లీ, దళిత హక్కుల పోరాట సమితి నగర కార్యదర్శి కుమార్, రాజా, అశోక్, ప్రసాద్, మహేష్, మహిళా సమాఖ్య నగర నాయకులు సులోచనమ్మ, సోఫియా, కల్లూరు విజయ, వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతి కార్యక్రమాలు

విశాలాంధ్ర -కర్నూలు: సీపీఐ శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఏపీ ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో టీజీవీ కళాసమితిలో ఏర్పాటు చేసిన ధూంధాం కార్యక్రమంలో ప్రజానాట్య మండలి కళాకారుల పాటలు, ఆటలు, నృత్యాలు సభికులను అలరించాయి. ఈ సందర్భంగా కళాకారులు పాడిన పాటలు ఉర్రూతలూగించాయి. బాలికలు, చిన్నారులు కోలాటాలు,నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పీ రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య, సినీ డైరెక్టర్ బాబ్జిలు సీపీఐ వసంత వేడుకల గురించి వివరించారు. సీపీఐ నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి, ఏపీ ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు చంద్రానాయక్, పెంచలయ్య, రామకృష్ణ, గుంటూరు రామారావు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకట్రాముడు, నాగరాజు, సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు, ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు, పెద్దఎత్తున, కళాకారులు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి నివారణకు బోర్లు మంజూరు

విశాలాంధ్ర-గూడూరు: వేసవిలో తాగునీటి ఎద్దడి సమస్య పరిష్కారానికి కోడుమూరు నియోజకవర్గం టిడిపి నాయకులు డి విష్ణువర్ధన్ రెడ్డి, ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ఆదేశాల మేరకు ఎంపీ నిధులతో కర్నూలు ఎంపీ బసిరెడ్డి నాగరాజు 6 బోర్లు మంజూరు చేసినట్లు మండల కన్వీనర్ జే సురేష్ తెలిపారు. శనివారం మండలంలోని ఆర్ ఖానాపురంలో స్థానిక టిడిపి నేతలతో కలిసి మండల కన్వీనర్ జి సురేష్ బోర్ వెల్ వాహనంతో బోరు ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా జే సురేష్ మాట్లాడుతూ వేసవి కాలం దృష్ట్యా ప్రజలకి తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తుగా బోర్లను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. తాగునీటి సమస్య ఉన్న గ్రామాలను అధికారులు గుర్తిస్తే మరిన్ని బోర్లను వేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. పెంచికలపాడు, ఆర్ ఖానాపురం, మునగాల, మల్లాపురం, జూలకల్, కే నాగలాపురం గ్రామాలకు ఒకటి చెప్పిన బోర్లు మంజూరైనట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఖానాపురం సర్పంచ్ మునిస్వామి, టిడిపి నేతలు సుమన్ బాబు, మన్యంకొండ, కిష్టన్న, చిన్న నరసింహులు తదితరులు పాల్గొని విష్ణువర్ధన్ రెడ్డి, ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరికి కృతజ్ఞతలు తెలిపారు.

బెస్ట్ ఎలెక్టోరల్ అవార్డ్‌ను అందుకున్న జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర – బ్యూరో కర్నూలు: రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ బెస్ట్ ఎలెక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డ్‌ను జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అందుకున్నారు. శనివారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఈ అవార్డును అందుకున్నారు. బాపట్ల కలెక్టర్‌గా 2024 లో ఓటర్ల జాబితా తయారీ, సార్వత్రిక ఎన్నికల నిర్వహణ తదితర అంశాల్లో సమర్థవంతంగా పని చేసినందుకు ఎన్నికల కమిషన్ జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషాను బెస్ట్ ఎలెక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డ్‌ను అందచేసింది.

ఉత్తమ పోలింగ్ అధికారి అవార్డు ప్రధానం

విశాలాంధ్రు-హెరాళగుంద: మండలంలోని గజ్జహళ్లి పోలింగ్ బూత్ 3 పోలింగ్ అధికారిగా పనిచేసిన తలారి రాఘవేంద్రకు ఉత్తమ పోలింగ్ అధికారిగ జిల్లా జాయింట్ కలెక్టర్ దివ్య శనివారంఅవార్డు ప్రదానం చేశారని తాసిల్దార్ నిజాముద్దీన్ తెలిపారు. నియోజకవర్గంలోనే ఉత్తమ పోలింగ్ బూత్ అధికారిగ పనిచేసినందుకే అవార్డు దక్కిందని అన్నారు. ఓటర్ కార్డులు చేర్పులు, మార్పులు తోపాటు అర్హులైన యువతి, యువకుల కు ఓటు హక్కును కలిగించారని అన్నారు. అవార్డు పొందిన రాఘవేంద్రకు తహశీల్దార్ నిజాముద్దీన్ అభినందించారు. అవార్డు పొందడం పట్ల మండలానికి గర్వకారణం అని కొనియాడారు ఇతర బీఎల్వోలు అవార్డు గ్రహీత చేసిన పనిని చేస్తే మండలానికి మంచి పేరు వస్తుందని పేర్కొన్నారు.

ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర – క్రిష్ణగిరి. జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఉపాధి ప్రోగ్రాం అధికారి మోహన్ కుమార్ అన్నారు. శనివారం మండల పరిధిలోని ఎరుకల చెరువు గ్రామంలో ఉపాధి పనులను ఆయన తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన కూలీలతో మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంతాల్లో వలసలు నివారించేందుకు ఉపాధి పనులను ప్రవేశ పెట్టిందన్నారు. ఉపాధి గ్రామీణ హామీ పథకంలో పనులకు వచ్చే వారికి వేతనాలు వెంటనే చెల్లిస్తామని ఆయన తెలిపారు. కొలతల ప్రకారంగా పనులు చేయాలి మాస్టర్ ను పని ప్రదేశానికి తీసుకువచ్చి హాజరు వేయాలన్నారు. ఉపాధిలో అవినీతికి పాల్పడితే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి ఈజీ మధుకృష్ణ , టెక్నికల్ అసిస్టెంట్ శేషి రెడ్డి, సీనియర్ మేటీలు, ఉపాధి కూలీలు ఉన్నారు.

ఏఐటీయూసీ క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర – కోడుమూరు: సిపిఐ, ఏఐటియుసి, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ఏఐటీయూసీ క్యాలెండర్‌ను కోడుమూరు ఎస్సై ఏపీ శ్రీనివాసులు ఆవిష్కరించారు. స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏఐటియుసి మండల కార్యదర్శి మద్దూరు చిన్నరాముడు, సిపిఐ మండల కార్యదర్శి రాజు ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు మధులతో కలిసి ఎస్సై ఆవిష్కరించారు.

అధికారుల నిర్లక్ష్యం వల్ల విద్యార్థి మృతి ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్

విశాలాంధ్ర – మంత్రాలయం: నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలోని మాధవరం పోలీస్ స్టేషన్ పరిధిలో సౌలహళ్లే మెన్ రోడ్డుపై ప్రమాదం జరిగి విద్యార్థి మృతి చెందింది విద్యార్థి మృతికి నిరసనగా ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, ఆధ్వర్యంలో విద్య నగర్, పాఠశాలను బంద్ చేసి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మండల కోశాధికారి వీరేష్ ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి రాజు మాట్లాడుతూ సుంకేశ్వరి గ్రామానికి చెందిన గొర్రేల ఆంజనేయ, గొర్రేల ఈరమ్మ కుమార్తె గొర్రేల అనూష పదో తరగతి విద్యానగర్ ఎస్ఎంకెవీ హై స్కూల్‌లో పదో తరగతి విద్యను అభ్యసిస్తుందని, శనివారం ఉదయం పాఠశాలకు బయలుదేరినట్లు తెలిపారు. బస్సులు లేక పోవడంతో ఆటోలో బయలుదేరిందని, కిలోమీటర్ దాటిందో, లేదో వెనకనుంచి ఆటో విద్యార్థిని గుద్దడంతో అక్కడి అక్కడే మృతి చెందిందన్నారు. ఆర్టీవో అధికారులకు నిర్లక్ష్యం వల్లనే విద్యార్థులు ప్రాణాలు పోతున్నాయన్నారు. ప్రైవేట్ వాహనాలపై ఉన్న శ్రద్ధ విద్యార్థుల ప్రాణాలపై చూపాలన్నారు. వెంటనే విద్యార్థి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, గాయాలైన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ప్రతి గ్రామానికి విద్యార్థుల బస్సులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించి మృతి చెందిన విద్యార్థి కుటుంబాన్ని గాయాలు అయిన విద్యార్థులను ఆదుకోవా లన్నారు. గాయాలైన విద్యార్థులకు వైద్య ఖర్చులు ప్రభుత్వమే అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లెక్చరర్‌ను వెంటనే అరెస్ట్ చేయాలి : ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర- ఆదోని క్రైం: పెళ్లి చేసుకుంటానని నమ్మబలికి అమ్మాయిని శారీరకంగా వాడుకొని మాట మార్చిన లెక్చరర్ రవికుమార్ను వెంటనే అరెస్టు చేయాలని ఏఎస్ఎఫ్ పట్టణ ట్రెజరర్ శేఖర్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఆదోని జూనియర్ బాలికల కళాశాలలో ఇంటర్ చదువుతున్న అలింటీ అనే విద్యార్థిని కౌతాళం జూనియర్ కళాశాలలో సివిక్స్ లెక్చరర్‌గా పనిచేస్తున్న రవి శారీరకంగా వాడుకొని, పెళ్లి చేసుకోమంటే చేసుకోను అని చెప్పి మాట మార్చిన లెక్చరర్ రవిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కౌతాళం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడానికి వెళ్లగా సీఐ, రవికుమార్ ఇద్దరు కుమ్మక్కై అమ్మాయిని అనరాని మాటలు మాట్లాడటం ఎంతవరకు సమంజసమన్నారు. ఇప్పటివరకు లెక్చరర్ రవికుమారును ఎందుకు అరెస్టు చేయడం లేదని ఏఐఎస్ఎఫ్ తరఫున డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈ కేసులో బాధితురాలు ఆర్ఎంటీతో పాటు వీరేష్ అనే అబ్బాయి ఇద్దరు కలిసి బ్లాక్ మెయిల్ చేస్తున్నారని సివిక్స్ లెక్చరర్ రవి కౌతాళం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని, పూర్తిస్థాయిలో విచారణ చేసి తప్పు చేసిన వారిపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

మిత్రుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

విషాలాంధ్ర- తుగ్గలి: మండల పరిధిలోనే రామ లింగయ్య పల్లి జడ్పీ పాఠశాలలో 2010లో పదో తరగతి చదివిన దస్తగి రయ్య ఇటీవల రోడ్డు ప్రమా దంలో మరణించడంతో ఆయన భార్య షరీఫాకు తోటి మిత్రులు శనివారం రూ.31 వేల ఆర్థిక సాయం అందించారు. గత పది రోజుల క్రితం దస్తగిరయ్య గుత్తి రైల్వే స్టేషన్‌కి వెళ్లి బంధువులను రైలు ఎక్కించి, తిరిగి ద్విచక్ర వాహనంపై వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది. దీంతో మృతి చెందిన దస్తగిరయ్య మిత్రులు అందరూ కలిసి రూ 31 వేలు ఆయన భార్యకు షరీఫా కు అందజేశారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు.

ప్రజలకు అందుబాటులో ఉంటా..

విశాలాంధ్ర – హెరాళగుంద: మండల ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఇంచార్జ్ తహశీల్దార్ డి.నిజాముద్దీన్ అన్నారు. రెగ్యులర్ తహశీల్దార్‌గా ఉన్న కే సతీష్ ప్రమోషన్‌పై కొవ్వూరుకు డిప్యూటీ కలెక్టర్గ బదిలీ కావడంతో డిప్యూటీ తహశీల్దార్ నిజాముద్దీన్ కు జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా ఇన్చార్జ్ తహశీల్దార్‌గా నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా నిజాముద్దీన్ మాట్లాడుతూ మండలంలో రెవెన్యూ సమస్యలు ఏమైనా ఉన్న ప్రజలు దరఖాస్తు చేసుకుంటే సిబ్బంది ద్వారా విచారించి పరిష్కరిస్తానని అన్నారు.

రూ.18 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం పూర్తి

విశాలాంధ్ర – నందవరం : మండల పరిధిలోని రాయచోటి గ్రామంలో రూ.18 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం పూర్తయిందని మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ రాయచోటి రామకృష్ణా రెడ్డి తెలిపారు. శనివారం అయన విలేకరులతో ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వర రెడ్డి ఆదేశాలతో గ్రామంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశామని, ఎమ్మెల్యే సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చూడుతున్నామన్నారు. ఎమ్మెల్యే బివిజే దృష్టి పెట్టడంతో మండల వ్యాప్తంగా సిసి రోడ్లు, డ్రైనేజీలు, గోకులం షెడ్లు నిర్మాణాలు జరిగాయన్నారు.

నేడు కేంద్ర కార్మిక, రైతు సంఘాల నిరసన జయప్రదానికి ప్రజాసంఘాలు

విశాలాంధ్ర -పత్తికొండ : రైతాంగ, కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా 26న జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏఐటీయూసీ, సీఐటీయూ, రైతు సంఘాలు కోరారు. శనివారం చదువుల రామయ్యా భవన్‌లో ఏఐటీయూసీ, సీఐటీయూ రైతు సంఘం తాలూకా అధ్యక్ష కార్యదర్శులు ఎం.రంగన్న, డి.గోపాల్, జి.నెట్టికంఠయ్య, బి.సురేంద్రకుమార్, ఎం.కారన్న, సిద్ధయ్య గౌడ్, ఎం.రంగారెడ్డి, సీపీఐ, సిపిఎం మండల కార్యదర్శులు డి.రాజాసాహేబ్, వెంకటేశ్వర్ రెడ్డిలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రైవేటీకరణ విదానాలు వల్ల కార్మికులకు ఉన్న హక్కులను కోల్పోతున్నారని తెలిపారు. రైతు వ్యవసాయ నల్ల చట్టాలు అమలు చేసే క్రమంలో బిజెపి ప్రభుత్వం దూకుడుగా పోతుందని పెద్ద ఎత్తున రైతాంగం ఇటివాల డిల్లీలో పోరాటాలు చేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం చాలా దుర్మార్గమని ధ్వజమెత్తారు. ఈనెల 26న దేశవ్యాప్తంగా జరుగనున్న నిరసను రైతులు, కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ తాలూకా ఉపాధ్యక్షులు ఎం.రాజప్ప పాల్గొన్నారు.

రైతుసేవా కేంద్రాల్లో మద్దతు ధరతో కొనుగోలు

విశాలాంధ్ర – కోడుమూరు : రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరతో రైతు సేవ కేంద్రాల్లో కందుల కొనుగోలు చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి ఎస్.రవిప్రకాష్ తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ మద్దతు ధరతో కందుల కొనుగోలు కేంద్రాలు మండలంలోని ప్రతి రైతు సేవా కేంద్రంలో ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర కందుల క్వింటాలు రూ.7,550లతో కొనుగోలు చేయనున్నట్లు వెల్లడించారు. ఖరీఫ్ సీజన్లో వేసిన కంది పంట పంట నమోదు చేయించుకున్న రైతులు మద్దతు ధరకు మీ గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో అమ్ముకొనుటకు అవకాశం ఇచ్చినట్లు తెలిపారు. ప్రతి రైతు ఆధార్ కార్డు, పొలం పాస్ బుక్, బ్యాంక్ అకౌంట్ బుక్ తీసుకెళ్లి రైతు సేవా కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. రైతులకు గన్ని బ్యాగులు ప్రభుత్వం సరఫరా చేస్తుందని, గ్రామం నుంచి మార్క్ఫెడ్ వారు సరుకును తీసుకెళ్తారని వివరించారు.

అనూష మృతదేహానికి నివాళ్లర్పించిన డీఈవో

విశాలాంధ్ర – కర్నూలు ఎడ్యుకేషన్ : ప్రమాదావశాత్తు మృతి చెందిన ఎస్ఎంకేవి ఉన్నత పాఠశాల, విద్యా నగర్, మంత్రాలయం మండలం చెందిన పదో తరగతి బాలిక జి.అనూష మృతదేహానికి ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద జిల్లా విద్యాధికారి ఎస్.శ్యామ్యూల్ పాల్ పూలమాల వేసి నివాళులర్పించారు. డిఈఓ ఈ సంఘటన తెలుసుకొని ఉన్నపాటున ఎమ్మిగనూరుకు వెళ్లి తల్లి తండ్రులను కలసి ఓదార్చి, వారి శోక సంద్రంలో తాను కూడా కన్నీరు మున్నీరు అయ్యారు. బాలిక తండ్రికి అంత్యక్రియల నిమిత్తం వ్యక్తిగతంగా రూ.10వేల ఆర్థిక సహాయం చేసి తండ్రిని ఓదార్చారు. తమ పిల్లలు చదువుకునేందుకు బస్ సౌకర్యం కల్పించాలని చౌటుపల్లి, సుంకేశ్వరీ గ్రామప్రజలు కోరారు.

హత్యా రాజకీయాలు మాని, అభివృద్ధి చేయండి : వైసీపీ

విశాలాంధ్ర -ఆలూరు: హత్యా రాజకీయాలు మానుకుని, అభివృద్ధికి సహకరించాలని వైసీపీ నాయకులు కోరారు. మండలంలోని అరికేర గ్రామంలో శుక్రవారం ఫీల్డ్ అసిస్టెంట్ బండారి కురువ ఈరన్న హత్యకు గురైన విషయం తెలిసిందే. శనివారం జిల్లా వైసీపీ జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి, ఆలూరు ఎమ్మెల్యే బుసిన విరుపాక్షిలు గ్రామానికి చేరుకుని ఈరన్న భౌతికాయానికి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం హత్యా రాజకీయాలకు సహకరించడం దారుణమన్నారు. ఈ కూటమి ప్రభుత్వం హత్యా రాజకీయాలకు సహకరించడం దారుణమని, ఇలాంటి హత్యా రాజకీయాలు మానుకోవాలన్నారు. మాజీ పార్లమెంటు సభ్యులు గోరంట్ల మాధవ్, పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి మాట్లాడుతూ ఈరన్న కుటుంబాన్ని ఈ ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఆ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి, కోటి రూపాయలు ఎక్స్‌గ్రేసియా ప్రకటించాలన్నారు. రాష్ట్రంలో హత్యా రాజకీయాలు మానుకొని, రాష్ట్ర అభివృద్ధి పరిపాలన చేయాలన్నారు. ఈ రాష్ట్ర ప్రజలు మీపై ఎంతో అభిమానంతో 164 శాసనసభ్యులను గెలిపించారని, ఇలాంటి మెజార్టీ ఇచ్చిన రాష్ట్ర ప్రజలకు ఇలాంటి హత్యా రాజకీయాలు చేయడం హేమమైన చర్య అన్నారు. మృతుని కుటుంబాన్ని పరామర్శించి, అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. హత్య చేసిన నిందితులను వెంటనే అదుపులోకి తీసుకొని శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళ నాయకురాలు శశికళ, చంద్రమోహన్, మొలగవల్లి చిన్న ఈరన్న, అరికేరి వీరేష్, మరకట్టు ఎల్లప్ప, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్ హత్యను ఖండించిన ఎంపీ

విశాలాంధ్ర -కర్నూలు సిటీ: కర్నూలు జిల్లా ఆలూరు మండలం అరికేర గ్రామంలో శుక్రవారం జరిగిన ఫీల్డ్ అసిస్టెంట్ ఈరన్న హత్యను ఎం.పి బస్తిపాటి నాగరాజు తన కార్యాలయంలో తీవ్రంగా ఖండించారు. కూటమి ప్రభుత్వం హత్యా రాజకీయాలను ప్రోత్సహించదని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కక్షపూరిత రాజకీయాలు చేసే వారిని ,ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తల పై దాడులు చేసే వారు సొంత పార్టీ నేతలైన సరే చర్యలు తీసుకుంటామన్నారు. ఇక ఈరన్నను టిడిపి నాయకులు హత్య చేశారని వైసిపి నేతలు ఆరోపిస్తున్నారని, పోలీసు విచారణలో హత్యకు సంబంధించిన అన్ని విషయాలు వెలుగులోకి వస్తాయన్నారు. హత్యకు పాల్పడిన వారు ఏ పార్టీకి చెందిన వారైనా సరే కఠిన చర్యలు ఉంటాయని ఎంపీ నాగరాజు తెలిపారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర – పెద్దకడబూరు :ఆలూరు మండలం అరికెరలో ఫీల్డ్ అసిస్టెంట్ కురువ బండారి ఈరన్నను హత్య చేసిన నిందితులను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని మాజీ ఎంపీపీ రఘురామ్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రమైన పెద్దకడబూరులో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ అరికెరలో ఫీల్డ్ అసిస్టెంట్ బండారి ఈరన్నను హత్య చేయడం దారుణమని తీవ్రంగా ఖండించారు. ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగం కోసం హత్యా రాజకీయాలకు తెర లేపడం హేయమైన చర్య అని విమర్శించారు. తక్షణమే ఫీల్డ్ అసిస్టెంట్ ను హత్య చేసిన నిందితులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ ను కూటమి నాయకులే హత్య చేశారని తెలిపారు. కావున ఈరన్న కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భాను ప్రకాష్ పాల్గొన్నారు.

ఈరన్న సంఘటన బాధాకరమైన : ఇంచార్జీ

విశాలాంధ్ర – ఆలూరు : టిడిపి ఇంచార్జీ వీరభద్ర గౌడ్, తనయుడు గిరి మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఆలూరు టీడీపి ఆఫీసులో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ, శుక్రవారం అరికేర గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ బండారి కురవ ఈరన్న హత్య ఘటన చాలా బాధాకరమన్నారు. ఇందులో కొంతమంది మాపై లేనిపోని అమాండాలు మోపుతున్నారని, అలా ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. హత్య చేసిన ఎవరినైనా శిక్ష పడవలసిందేనన్నారు. తమ ఎదుగుదల చూసి ఓర్వలేక ఇలాంటివి అబండాలు మోపుతున్నారన్నారు.

పాధి హామీ సిబ్బంది నలబ్యాడ్జీలతో నిరసన

విశాలాంధ్ర – సి.బెళగల్: ఫీల్డ్ అసిస్టెంట్ హత్యకు నిరసనగా సిబెలగల మండల ఉపాధి హామీ సిబ్బంది శనివారం నల్ల బ్యాడ్జీలతో మౌనం వహించి, నిరసన వ్యక్తం చేశారు. ఆలూరు మండలం అరిగేరి గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ హత్యకు నిరసనగా శనివారం మండల ఉపాధి హామీ సిబ్బంది మండల అభివృద్ధి అధికారి కార్యాలయం ముందు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేసి మౌనం పాటించారు. అనంతరం ఉపాధి హామీ సిబ్బంది మొత్తం వెళ్లి ఎంపీడీవో రాణెమ్మ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఏపీఓ రామన్నతో పాటు టిఏలు, ఆయా గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు తదితర ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహా కుంభాభిషేకానికి ముస్తాబవుతున్న ఉరుకుంద పుణ్యక్షేత్రం



విశాలాంధ్ర – కౌతాళం: జిల్లాలోని ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రాలలో ఒకటైన శ్రీ ఉరుకుంద (ఈరన్న) నరసింహస్వామి మహా కుంభాభిషేకోత్సవం ఫిబ్రవరి 1వ తేదీ నుండి వ తేదీ వరకు జరగనున్నట్లు డిప్యూటీ కమిషనర్ మరియు కార్యనిర్వాహణాధికారి మేడేపల్లి విజయరాజు తెలిపారు. ఉరుకుంద పుణ్యక్షేత్రానికి డిప్యూటీ కమిషనర్ హెూదా రావడం, ఈ సందర్భంలోనే కుంభాభిషేకానికి శ్రీకారం చుట్టడంతో ఉరుకుంద ఈరన్న భక్తులలో ఎంతో ఆసక్తి నెలకొంది. ఆలయ రాజగోపురాలు, ఆలయ ప్రాంగణం, పలు ముఖ్యమైన పనులు చక చకా జరుగుతున్నాయి. గతంలో, ప్రస్తుతానికి క్షేత్ర రూపురేఖలను ఈవో, కార్యాలయ సిబ్బంది, అర్చక సిబ్బంది, అందరూ కలిసికట్టుగా భక్తుల సహకారంతో అభివృద్ధి పనులు ముమ్మరం చేశారు 30వ తారీకు లోపు పనులన్నీ పూర్తి అయ్యే విధంగా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందించడమే లక్ష్యంగా ఉరుకుంద (ఈరన్న) నరసింహ స్వామి దేవాలయం రాష్ట్రంలోనే ప్రత్యేకత కలిగే విధంగా అభివృద్ధి పనులు మనం చేశారు.

ప్రత్యేక కార్యక్రమాలు: మహా కుంభాభిషేకం ఉత్సవాల్లో భాగంగా రాజగోపురం తో పాటు తూర్పు, పడమర, ఉత్తర ,దక్షిణ, గోపురాలకు కలశ ప్రతిష్టాపన , విజయ గణపతి, శ్రీ లక్ష్మీ అమ్మవారు, ధ్వజస్తంభం, నవగ్రహాలు ,యాగశాల ,ప్రతిష్టాపన కార్యక్రమాలు చేపడుతున్నట్లు డిప్యూటీ కమిషనర్ విజయరాజు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య పీఠాధిపతులు కంచి రామకోటి పీఠాధిపతులు విజయేంద్ర సరస్వతి స్వామి ,శ్రీశైలం పీఠాధిపతులు చెన్న సిద్ధరామ శివాచార్య స్వామి ,మంత్రాలయం పీఠాధిపతులు శుభదేంద్ర తీర్థ స్వామి, వీరితో పాటు వివిధ ప్రముఖ స్వాములు హాజరుకానున్నారు.

రాష్ట్ర మంత్రులు, అధికారులకు ఆహ్వానం: మహా కుంభాభిషేకానికి మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి ,నిమ్మల రామానాయుడు, టీ జి భరత్, దేవదాయ ధర్మదాయ శాఖ కమిషనర్ శ్రీరామ సత్యనారాయణ, కర్నూల్ ఎంపీ బస్తి పార్టీ నాగరాజు, మంత్రాలయం శాసనసభ్యులు వై బాల నాగిరెడ్డి, తో పాటు జిల్లా అధికారులు,, ప్రజా ప్రతినిధులకు ప్రత్యేకంగా ఆహ్వానించినట్లు ఈవో తెలిపారు.

హెలికాప్టర్ ద్వారా పూల వర్షం: మహా కుంభాభిషేకా కార్యక్రమానికి బెంగళూరుకు చెందిన భక్తుడు మంజునాథ్ హెలికాప్టర్ ద్వారా, రాజగోపురం, నాలుగు దిక్కులు ఉన్న గోపురాలకు కలశ ప్రతిష్టాపన సమయంలో పూల వర్షం కురిపిస్తారని ఈవో తెలిపారు. సూపరిండెంట్ వెంకటేష్, మల్లికార్జున స్వామి, ప్రధాన అర్చకులు వీరప్ప స్వామి, ఉప ప్రధానార్చకులు మహాదేవప్ప స్వామి, నాగరాజు స్వామి పాల్గొన్నారు.

అమరావతికి రూ.60 వేల కోట్ల అప్పు అవసరమా : చింతా మోహన్

విశాలాంధ్ర – కర్నూలు ఎడ్యుకేషన్ : కర్నూలు పరిస్థితే అమరావతికి వస్తుందేమోనని ౦౦ అనుమానం ఉందని కేంద్ర మంత్రి చింతామోహన్ అన్నారు. శనివారం నగరంలోని త్రిగుణలో ఆయన పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. 1953లో మద్రాస్ రాష్ట్రం నుంచి ఆంధ్ర రాష్ట్రం వేరు పడ్డప్పుడు, ఆచార్యరంగా, తరిమెల నాగిరెడ్డి తిరుపతిని రాజధాని చేయాలని కోరగా సంజీవరెడ్డి కర్నూలుకు తెచ్చాడని మళ్లీ ఆయనే హైదరాబాద్ అన్నాడని తెలిపారు. సరేనని అందరం ఒప్పుకున్నామని, హైదరాబాదు నుంచి నా మిత్రుడు చంద్రబాబు నాయుడు తుళ్లూరుకు తీసుకెళ్లగా మరో మిత్రుడి కుమారుడు జగన్మోహన్ రెడ్డి వచ్చి, మూడు రాజధానులన్నాడన్నారు. ఇప్పుడు చంద్రబాబు అమరావతి అభివృద్ధి పేరుతో ప్రపంచ బ్యాంక్, జర్మనీ, అడ్కో నుంచి అప్పులు చేసి రాష్ట్ర ప్రజలను ఏం చేయాలనుకుంటున్నాడని ప్రశ్నించారు. అమరావతికి నిధులు గ్రాంటుగా ఇవ్వాలని విభజన చట్టంలో ఉందని, చంద్రబాబు నాయుడు, మోడీని ఎందుకు గట్టిగా అడగలేక పోతున్నాడని, అప్పులు ఎందుకు తెస్తున్నాడన్నారు. కర్నూలు జిల్లాలో అభివృద్దే కనిపించలేదు. మా విజయభాస్కర్ రెడ్డి రెండుసార్లు ముఖ్యమంత్రిగా ఉన్నారని, పక్క జిల్లాకు చెందిన వైయస్ రాజశేఖర్ రెడ్డి, చంద్రబాబు నాయుడు ఇద్దరూ కర్నూలు జిల్లాకు చేసిందేమిటి. సంగమేశ్వరం వెళ్లాను లోకేషన్ అద్భుతంగా ఉంది. నాకు అక్కడే గుడిసేసుకుని, ఉండాలనిపించిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక్కసారి ఆ ప్రాంతాన్ని పరిశీలించి, టూరిస్ట్ స్పాట్‌గా, అభివృద్ధి చేయాలన్నారు. సంగమేశ్వరం వద్ద తీగల బ్రిడ్జి

వద్దు. అక్కడ ఆనకట్ట కట్టి, రాయలసీమ ప్రాంతాలను సస్యశ్యామలం చెయ్యాలన్నారు. విశాఖ ఉక్కు పై కార్పొరేట్ల కన్ను పడ్డదని, రియల్ ఎస్టేట్ చేసుకోవాలని అనుకుంటున్నారన్నారు. కొందరు బిజెపి నాయకులు బ్రోకరైజ్ కూడా చేశారు. కేంద్ర క్యాబినెట్లో విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటు పరం చేయబోమని తీర్మానం చేసి, ప్రకటన చేయాలన్నారు. ఈ బాధ్యత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకోవాలి. బ్యాంకులు–అప్పులు.ఎస్సీలకు 10శాతం ఓబీసీలకు 50 శాతం బ్యాంకులు అప్పులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మోడీ మిత్రుడు పవర్ ప్రాజెక్టు పేరుతో మళ్లీ ఇంకో 10 వేల కోట్లు అప్పులు కావాలని అడిగాడు. బ్యాంకులు ఇచ్చేందుకు తయారుగా ఉన్నాయి. దళితులకు, ఓబీసీలకు, బ్యాంకులు అప్పులు ఇవ్వకపోతే, పైకిలా వస్తారు.రిజర్వేషన్లు, ఉద్యోగాలతో, గొప్ప స్థాయికి ఎదగడం అసాధ్యమన్నారు.కాంగ్రెస్ పార్టీ, మహాత్మా గాంధీ, నెహ్రూ, అంబేద్కర్ తెలివితేటలు వల్ల ఎస్సీలకు 15శాతం, ఎస్టీలకు ఏడున్నర శాతం రిజర్వేషన్లు వచ్చాయి. సోనియా గాంధీ, అర్జున్ సింగ్ కృషి వల్ల ఓబీసీలకు 27శాతం విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు వచ్చాయి. చంద్రబాబు నాయుడు మిశ్రా కమిషన్ వేశారు. ఈ కమిషన్ ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు.తమిళనాడు, కేరళ, ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రులు సుప్రీమ్ జడ్జిమెంట్‌ను చెత్తబుట్టలో వేశారు. నీ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం ఏక సభ్య కమిషన్ వేయడం తప్పు. వెంటనే మిశ్రా కమిషన్ రద్దు చేయాలి. లేదంటే చంద్రబాబు నాయుడు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నాను.

ఘనంగా నంద్యాల జిల్లా దివ్యాంగుల క్రీడలు

విశాలాంధ్ర బ్యూరో – నంద్యాల : నంద్యాల పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురు రాఘవేంద్ర విద్యాసంస్థల సహకారంతో శనివారం స్థానిక శ్రీ గురు రాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ మైదానంలో జిల్లాస్థాయి దివ్యాంగుల క్రీడా పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నంద్యాల పారా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవాధ్యక్షులు గురు రాఘవేంద్ర విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ పి. దస్తగిరిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని క్రీడలను లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా దస్తగిరిరెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రత్యేకంగా క్రీడలు నిర్వహించడం ప్రశంసనీయమని, అందులో తను పాలుపంచుకోవడం సంతోషకరమన్నారు. భవిష్యత్తులో కూడా దివ్యాంగుల క్రీడలకు, దివ్యాంగ విద్యార్థులు ఉద్యోగ సాధనలో తన సహకారాన్ని కొనసాగిస్తానని ప్రకటించారు. డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ 100, 200, 400 మీటర్ల పరుగు పందాలు, లాంగ్ జంప్, జావలిన్, షాట్ పుట్ అంశాలలో పోటీలు జరుగుతాయని, శారీరక, మానసిక, కంటి చూపు, మరుగుజ్జు దివ్యాంగులు వివిధ వైకల్య క్యాటగిరిలలో పాల్గొంటారని తెలిపారు. విజేతలుగా నిలిచిన వారిలో ఎంపికైన వారు ఫిబ్రవరి రెండవ తేదీ గుంటూరులో జరగనున్న రాష్ట్రస్థాయి దివ్యాంగుల క్రీడా పోటీలలో జిల్లా తరఫున పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎంపివి రమణయ్య, కోఆర్డినేటర్ హనీఫ్ ఖాన్, వ్యాయామ ఉపాధ్యాయులు రాజు, చిరంజీవిరెడ్డి, సుబ్బారావు, తిరుపతి రెడ్డి, సందీప్, శశి,పోటీలు నిర్వహించారు.

జిల్లా కలెక్టర్‌కు ఉత్తమ ఎలక్టోరల్ అవార్డు

విశాలాంధ్ర బ్యూరో – నంద్యాల: 2024లో గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్‌గా ఎన్నికల నిర్వహణలో అత్యుత్తమ పనితీరు కనబరిచిన ప్రస్తుత నంద్యాల జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సేవలకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయానంద్ రాష్ట్రస్థాయి అవార్డును, ప్రశంశ పత్రాన్ని బహుకరించారు. శనివారం అమరావతిలో నిర్వహించిన 15వ జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకల్లో అవార్డును ప్రధానం చేశారు. 2024 సాధారణ ఎన్నికలలో అత్యుత్తమ విధులు నిర్వహించిన గుంటూరు జిల్లా అప్పటి జాయింట్ కలెక్టర్, మంగళగిరి రిటర్నింగ్ అధికారి ప్రస్తుత జిల్లా కలెక్టర్ జి.రాజకుమారికి ఉత్తమ అవార్డు లభించింది.

నేడు మద్యం, మాంసం దుకాణాలు బంద్

విశాలాంధ్ర – పెద్దకడబూరు: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నేడు మండలంలోని మద్యం, మాంసం దుకాణాలను బంద్ చేయాలని ఎస్ఐ నిరంజన్ రెడ్డి సూచించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవాన్ని జాతీయ పండుగగా జరుపుకుంటున్న సందర్భంగా పెద్దకడబూరులోని మద్యం దుకాణాలు, చికెన్, మటన్ షాపులు, మండలంలోని వివిధ గ్రామాలలో మాంసం దుకాణాలను బంద్ చేయాలని ఆదేశించారు.

స్టడీ మెటీరియల్ ఆవిష్కరణ

విశాలాంధ్ర–హొళగుంద: హొళగుంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విరామ సమయంలో పదవ తరగతి విద్యార్థులు సులభంగా ఉత్తీర్ణులు కావడానికి ఎస్టీయూ ఏపీ అకాడమిక్ కమిటీ తయారు చేసిన ఎస్ఎస్సి స్టడీ మెటీరియల్‌ను ప్రధానోపాధ్యాయులు ఎస్ఎండి నజీర్ అహ్మద్ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు ఎస్టీయూ ఏపీ అకాడమిక్ కమిటీ తయారుచేసిన స్టడీ మెటీరియల్ ఎంతో ఉపయోగకరంగా ఉందని, ఇందులో అన్ని సబ్జెక్టులకు సంబంధించి అకాడమిక్ స్టాండర్డ్ ప్రకారం తక్కువ సమయంలో ఎక్కువ మార్కులు మరియు కనీస మార్కులు పొందేలా ముఖ్యమైన ప్రశ్నలు సమాధానాలతో రూపొందించడం జరిగిందని అన్నారు ఏ బి సి డి గ్రేడ్ విద్యార్థులకు అందరికీ ఎంతో ఉపయోగకరంగా కలదని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఎస్టియు సంఘం నాయకులు దస్తిగిరి వలి, రామచంద్ర, ప్రభాకర్, గోపాల్, పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు పర్వీద్, పోతులూరు, మురళి సర్, నరసింహ రెడ్డి, రామచంద్రయ్య, మీటు నాయక్, జనార్దన్, వీర శేఖర్ రెడ్డి, సంజీవుడు తదితరులు పాల్గొన్నారు

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం

విశాలాంధ్ర – క్రిష్ణగిరి: ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ దేవ చంద్రశేఖర్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన క్రిష్ణగిరి బస్టాండ్ సమీపంలో జాతీయ ఎన్నికల దినోత్సవం సందర్భంగా విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని ఓటు హక్కు ద్వారా ప్రజా ప్రతినిధులను ఎన్నుకుంటూ రన్నారు. భారతదేశం అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమని ఓటు హక్కును దుర్వినియోగ పరచరాదని ఆయన తెలిపారు కుల,మత, ప్రాంతం,బేధం జాతి అనే భేదాలు ఓటు హక్కుకు లేవని ఆయన అన్నారు. అర్హులైన వారు ఓటుకు దరఖాస్తు చేసుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరంతర ప్రక్రియగా ప్రవేశపెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 మద్దయ్య, వీఆర్వోలు అయ్యన్న, వెంకటేశ్వర్లు, కంప్యూటర్ ఆపరేటర్ ప్రతాప్, ఇమ్మానియేల్, ఎస్ఆర్పి కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు, బూత్ లెవల్ అధికారులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ చేయించుకోండి..

విశాలాంధ్ర – వెలుగోడు : మండలంలో వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజేషన్ చేయాలన్న సంకల్పంతో దేశవ్యాప్తంగా చేపట్టిన ఫార్మర్ రిజిస్ట్రీ ఈనెల 26 నుండి ప్రారంభం కానున్నదని మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ తెలిపారు. వెలుగోడు పట్టణంలో రైతు సేవ కేంద్రం నందు రైతు అవగాహన కార్యక్రమం ఫార్మర్ రిజిస్ట్రేషన్ పై నిర్వహించారు. వారు మాట్లాడుతూ సాగు చేసే ప్రతి రైతు 14 అంకెల విశిష్ట గుర్తింపు సంఖ్య పొందాలని, వాటి కొరకు రైతు సేవా కేంద్రం సిబ్బందికి గ్రామ రెవెన్యూ అధికారులకు లాగిన్లు ఇవ్వడమైనదని తెలిపారు. 26 నుండి రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్య జారీ ప్రారంభం అవుతుందని, ఈ యూనిట్ కోడ్ తో రైతులకు అనేక ప్రయోజనాలు కలుగుతాయని, ప్రభుత్వ సబ్సిడీలు రుణాలు, పంటల బీమా వంటి పథకాలను పొందుటకు ఈ కోడ్ అనుసంధానం చేయనున్నారు.

అభివృద్ధి అడుగులు ఆరంభం

విశాలాంధ్ర–అవుకు: అవుకు పట్టణంలో సీసీ రోడ్డు ప్రారంభంతో అభివృద్ధికి అడుగులు ఆరంభమయ్యాయని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. అవుకు పట్టణానికి విచ్చేసిన మంత్రికి స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. పురాతన ఆలయమైన చెన్నకేశవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరము కోటా వీధిలో ఎన్ఆర్ఈజీఎస్, డీఎంఎఫ్ నిధులతో రూ.32 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును టీడీపీ సీనియర్ నాయకులు ఐవీ పక్కీరా రెడ్డి, చల్లా విజయభాస్కర్ రెడ్డి, కాటసాని చంద్రశేఖర్ రెడ్డి, ఐ ఉగ్రసేనారెడ్డి, మోట్ల రామిరెడ్డి, వంగల పరమేశ్వర్ రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. అనంతరము నాయకులతో కలిసి వీధులలో పర్యటించి, సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవుకు పట్టణాన్ని నియోజకవర్గంలోనే ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతానన్నారు. అందులో భాగంగా సీసీ రోడ్డు ప్రారంభంతో అడుగులు ప్రారంభమయ్యాయని అన్నారు. రానున్న ఐదు సంవత్సరాల కాలంలో అవుకు పట్టణ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని అన్నారు. గత ఎన్నికల్లో కౌకు పట్టణంలో అన్ని వర్గాల వారు అత్యధిక మెజార్టీని అందించారని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో అభివృద్ధి చేస్తానని అన్నారు. తేరు వద్ద నుండి మండపం వీధి వరకు రోడ్డు వెడల్పు కార్యక్రమాన్ని త్వరలోనే ప్రారంభిస్తామని అందుకు అందరూ సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం ఎస్టీషియల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటరమణ నాయక్, గిరిజన కో–ఆపరేటివ్ డైరెక్టర్ అరుణ్ కుమార్ నాయక్, తెలుగు యువత జిల్లా అధికార ప్రతినిధి వెంకట్ రాముడు నాయక్,తిక్కన్న,దంతల రమణ,ఐసేట్టి శ్రీరాములు,గుడిపాటి రామకృష్ణ, గుడిపాటి అరవిందు,అధికారులు ప్రజలు,తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

గురురాజా ఇంగ్లీష్ మీడియంలో రన్ ఫర్ రిపబ్లిక్ డే

విశాలాంధ్ర బ్యూరో – నంద్యాల : నంద్యాల శ్రీ గురురాజా ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన రన్ ఫర్ రిపబ్లిక్ డే కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని స్వాతంత్ర ఉద్యమ స్ఫూర్తి విద్యార్థులకు నింపేలా గురురాజా పాఠశాల డైరెక్టర్ పి.షేక్షావలి రెడ్డి పర్యవేక్షణలో రన్ ఫర్ రిపబ్లిక్ డే ర్యాలీని నిర్వహించారు. ర్యాలీలో 350 అడుగుల జాతీయ జెండాను ప్రదర్శిం చారు. ఈ కార్యక్రమ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా నంద్యాల ఎస్డిపిఓ మంద జావళి ఆల్ఫోన్స్ పాల్గొని ర్యాలీని ప్రారంభించారు. ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ జి. రవికృష్ణ, గురురాజా ఇంగ్లీష్ మీడియం పాఠశాల డైరెక్టర్ పి. షేక్షావలి రెడ్డి, సిఐలు ఇస్మాయిల్, మల్లికార్జున గుప్తా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్డిపిఓ మంద జావళి ఆల్ఫోన్స్ మాట్లాడుతూ విద్యార్థులకు స్వాతంత్ర ఉద్యమ పూర్తి నింపేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. విద్యార్థుల్లో ఉద్యమ భావాన్ని నింపేందుకు శ్రీ గురు రాజ పాఠశాల యాజమాన్యం నిర్వహించిన రన్ ఫర్ రిపబ్లిక్ డే కార్యక్రమంలో పాల్గొనడం తనకు ఆనందాన్ని కలిగించిందన్నారు. ట్రాఫిక్ సీఐ మల్లికార్జున గుప్తా మాట్లాడుతూ నంద్యాల పట్టణ ప్రజలందరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలన్నారు. ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ జి.రవికృష్ణ మాట్లాడుతూ గురురాజ పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు అవగాహన కల్పించడంలో ఎల్లప్పుడు ముందుంటుందన్నారు. పాఠశాల డైరెక్టర్ షేక్షావలి రెడ్డి మాట్లాడుతూ రన్ ఫర్ రిపబ్లిక్ డే కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ర్యాలీ నంద్యాల టెక్కే మార్కెట్ యార్డ్ నుండి ప్రారంభమై పద్మావతి నగర్ మీదుగా మున్సిపల్ కార్యాలయం వరకు సాగింది.

షెడ్డు నిర్మాణం కొరకు స్థల పరిశీలన

విశాలాంధ్ర – సి.బెళగల్: చెత్త నుండి సంపద తయారీ కేంద్రం నిర్మాణం కొరకు శనివారం స్థలాన్ని పరిశీలించారు. సి బెళగల్ మండల పరిధిలోని పోలకల్ గ్రామపంచాయతీలో మండల అభివృద్ధి అధికారి రాణెమ్మ, మరియు ఈ ఓ ఆర్ డి ఈశ్వరయ్య స్వామి ఆ గ్రామపంచాయతీ కార్యదర్శి సునీల్ రాణి తో కలిసి చెత్త నుండి సంపద తయారీ కేంద్రం కొరకు పోలుకలు గ్రామంలో స్థలాన్ని పరిశీలించి అనంతరం వారు మాట్లాడుతూ పొలకల గ్రామపంచాయతీలో షెడ్యూల్ నిర్మాణం కొరకు స్థలాన్ని గుర్తించి క్లీనింగ్ చేయడం జరిగింది అని షెడ్డు నిర్మాణానికి అవసరమైన ఏర్పాట్లు సర్పంచ్ కుమారుడు అమర్నాథ్ చేయడం జరిగింది. అందువలన తొందరలోనే ఎన్ ఆర్ జి ఈ ఎస్ నిధులతో షెడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయించడం జరుగుతుంది అని ఎంపీడీవో రాణెమ్మ, ఈ ఓ ఆర్ డి ఈశ్వరయ్య స్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో అమర్నాథ్ మరియు పంచాయతీ కార్యదర్శి సునీల్ రాణి ఆ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

వాహనాలు నడిపేటప్పుడే జాగ్రత్తలు పాటించాలి

విశాలాంధ్ర – ఆళ్లగడ్డ : రోడ్లపై వాహనాలను నడిపే సమయంలో జాగ్రత్తలు పాటించాలని ఆళ్లగడ్డ డిఎస్పి ప్రమోద్ కుమార్ అన్నారు. స్థానిక కేవీ సుబ్బారెడ్డి డిగ్రీ కళాశాల ఆవరణంలో కళాశాల ప్రిన్సిపల్ మల్లేశ్వర రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఓబన్న అధ్యక్షతన ఏర్పాటు చేసిన జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా డ్రైవర్లకు, క్లీనర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీఎస్పీ ప్రమోద్ కుమార్, నంద్యాల బ్రేక్ ఇన్స్పెక్టర్ రవిశంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు వాహనాలు నడిపేటప్పుడు పాటించవలసిన భద్రతా సూచనలను వివరించారు. ప్రజలను వారి గమ్య స్థానాలకు సురక్షితంగా చేర్చాలన్నారు. ఆటో డ్రైవర్లు వారి పేర్లు సెల్ నెంబర్లు ఆటో వెనుక రాయించుకోవాలని సూచించారు. డ్రైవర్లు తప్పనిసరిగా లైసెన్సులు కలిగి ఉండాలన్నారు. అనంతరం డిఎస్పి ప్రమోద్ కుమార్ ను ఘనంగా సన్మానించారు.

ఓటే వజ్రాయుధం: ఆర్డీవో సందీప్ కుమార్

విశాలాంధ్ర –గూడూరు: ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధంతో సమానమని, ఓటు విలువను ప్రతి ఒక్కరు గుర్తించి సద్వినియోగం చేసుకోవాలని కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని స్థానిక వెలుగు కార్యాలయంలో తహశీల్దార్ కే రామాంజనేయులు, ఎంపీడీవో శివనాగప్రసాద్, గూడూరు కమిషనర్ నాగరాజుతో కలిసి ఆర్డిఓ ఓటు హక్కు పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఆర్డిఓ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని దేశ భవిష్యత్తును కాపాడాలని గుర్తు చేశారు. అనంతరం ఓటర్ దినోత్సవ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస పోటీలలో గెలుపొందిన ప్రభుత్వ జూనియర్ కళాశాల, శ్రీ సాయి వెంకటేశ్వర కాలేజీ, ఎస్ఆర్ డిగ్రీ కాలేజీ విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్

విశాలాంధ్ర – ఆదోని క్రైం: ఫిబ్రవరి 7, 8, 9 తేదీల్లో ఆల్ డిపార్ట్మెంట్స్ ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ 2025 నిర్వహిస్తున్నామని నిర్వాహకులు ముజీబ్ అహ్మద్ తెలిపారు. శనివారం మున్సిపల్ కమిషనర్ కృష్ణకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ముజీబ్ అహ్మద్ మాట్లాడుతూ ఉద్యోగ బాధ్యతల్లో మునిగిపోయి ఉన్న ఉద్యోగులందరికీ ఆటవిడుపు కోసం ఆదోని మున్సిపల్ మైదానంలో ఆల్ డిపార్ట్మెంట్స్ ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ టోర్నమెంటులో మున్సిపల్ ఉద్యోగులు, జర్నలిస్టు సోదరులు, ఉపాధ్యాయులు, రెవెన్యూ ఉద్యోగులు, న్యాయవాదులు, రైల్వే ఉద్యోగులు, పోలీసులు జట్లు పాల్గొంటారని తెలిపారు.

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

విశాలాంధ్ర – చాగలమర్రి : ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించి ప్రమాదాలను నివారించాలని టోల్ ప్లాజా హెడ్ మదన్మోహన్, సీనియర్ మేనేజర్ అరుణ్ రాజ్, మేనేజర్ ఖాదర్ వలీ, ఎస్‌హెచ్ఓ శంకర్‌లు తెలిపారు. శనివారం 36వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా చాగలమరి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ స్థానిక పాఠశాల నుండి పెద్దమకానం, గాంధీ సెంటర్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు హెల్మెట్లు ధరించి వాహనాలు నడపాలని,మద్యం సేవించి వాహనాలు నడపరాదని, సీట్ బెల్టు తప్పనిసరిగా ధరించాలని నినాదాలు చేశారు. అనంతరం ఇంచార్జ్ ఫారామెడికల్ అబ్దుల్ కలాం రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు సిపిఆర్ నిర్వహించడంపై డెమో చేశారు కార్యక్రమంలో ఇంచార్జ్ హెచ్ఎంఐడి కె.శాస్త్రి, ఆర్ఓఎం నరేశ్వర్ రెడ్డి, ప్లాజా మేనేజర్ ప్రదీప్ మాలిక్, రూట్ ఆఫీసర్ కుతుబుద్దీన్ బాష, ఉపాధ్యాయులు, టోల్ ప్లాజా సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మరో అవకాశం సంకల్పించిన వైస్ ఛాన్సలర్

విశాలాంధ్ర – కర్నూల్ ఎడ్యుకేషన్: రాయలసీమ యూనివర్సిటీ పరిధిలో ఉన్న డిగ్రీ ,16, ,17, 2018 సంవత్సరాల్లో చేరి తమ కోర్సు పూర్తి చేసుకోలేని వారికి విశ్వవిద్యాలయం మరో అవకాశాన్ని కల్పించామని రాయలసీమ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ఎన్‌టికే నాయక్ శనివారం తెలిపారు. ఫిబ్రవరి 6 నుండి మార్చి 15 వరకు జరుగుతాయని కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ వెంకటేశ్వర్లు తెలిపారు.

యువ ఓటర్లు తప్పనిసరిగా ఓటర్లుగా నమోదు కావాలి : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర – బ్యూరో కర్నూలు: యువ ఓటర్లు తప్పనిసరిగా ఓటర్లుగా నమోదు కావాలని, ఓటర్లు అందరూ ఓటు హక్కును తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య అన్నారు. శనివారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో నిర్వహిస్తున్న జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, జిల్లా అధికారులు, వివిధ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా 1950వ సంవత్సరంలో ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. 2011వ సంవత్సరంలో మొదటి సారిగా జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జనవరి 25న నిర్వహించుకోవాలని క్యాబినేట్‌లో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రతిపాదించడం జరిగిందన్నారు. ఎవరి క్రింద బానిసత్వం ఉండకుండా మన దేశాన్ని మనమే పరిపాలించుకోవాలనే ఉద్దేశ్యంతో రాజ్యాంగాన్ని రూపొందించుకోవడం జరిగిందన్నారు. ఈ రాజ్యాంగం రూపొందించడానికి ఎన్నో సంప్రదింపులు, సమావేశాలు నిర్వహించి తయారు చేసుకోవడం జరిగిందన్నారు. త్వరలోనే వన్ బిలియన్ ఓటర్లు నమోదు అయ్యే అవకాశం ఉందన్నారు. దేశ వ్యాప్తంగా 65 శాతం ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 80 శాతం ఓటింగ్ శాతం ఉందన్నారు. ఓటర్లుగా మన బాధ్యతగా ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలన్నారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చిరంజీవి, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమీషనర్ రవీంద్ర బాబు, ఉపాధి కల్పన అధికారి దీప్తి, ఎన్నిక విభాగ సూపరింటెండెంట్ మురళీ, జి.పుల్లయ్య, కె.వి. సుబ్బారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల, సిఎస్సి కాలేజీ ఆఫ్ ఫార్మసీ, ఎస్టీబీసీ, ఉస్మానియా డిగ్రీ కళాశాల, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రాయలసీమ రత్నం స్వాతంత్ర్య సమరయోధులు టీకేఆర్ శర్మ

విశాలాంధ్ర – కర్నూలు ఎడ్యుకేషన్: ప్రముఖ స్వతంత్ర సమరయోధులు గాంధేయవాది రాయలసీమ గర్వించదగ్గ విశిష్ట దేశభక్తులు టికె ఆర్ శర్మ అని వారి శతజయంతి ఉత్సవాన్ని జరుపుకోవడం సంతోషకరమని క్లస్టర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య డివిఆర్ సాయి గోపాల్ అన్నారు. క్లస్టర్ యూనివర్సిటీ సభ భవనంలో జరిగినటువంటి విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గాంధీ వర్ధంతి నాడు టీకేఆర్ శర్మ శత జయంతి జరుపుతున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా బహుముఖీనమైన శర్మ నాయకత్వాన్ని సమాజ ప్రేమను గుర్తుకు చేసుకుంటూ సదస్సు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. సాహితీ సదస్సు సహకారంతో శర్మ శతజయంతి సభను క్లస్టర్ యూనివర్సిటీ కెవిఆర్ క్యాంపస్ లో నిర్వహించటం జరుగుతుందని వారు తెలిపారు. గాడిచర్ల ఫౌండేషన్, సాహితీ సదస్సు అధ్యక్షులు కురాడి చంద్రశేఖర కల్కూర మాట్లాడుతూ ప్రముఖ సోషలిస్టుగా వందల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచిపెట్టిన సహృదయులు గాంధీజీ,ప్రకాశం బాటలో వారి సిద్ధాంతాల వెంట నడిచిన ఉన్నత శ్రేణి జాతీయ నాయకులు శర్మ అని గుర్తు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు లిగాంధేయ సమతావాదం -నేటి ఆవశ్యకతలి అనే అంశంపై వకృత్వము వ్యాసరచన పోటీలు నిర్వహించి, బహుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. శర్మ శత జయంతి సభను విజయవంతం చేయాలని, కుమారుడు టికే కృష్ణమూర్తి అల్లుడు మురళి కుటుంబ సభ్యులు

కోరారు. రిజిస్ట్రార్ డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ టీకేఆర్ శర్మ శత జయంతి ఉత్సవాల్లో క్లస్టర్ యూనివర్సిటీ భాగస్వామ్యం అయినందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ సమావేశంలో జెఎస్ఆర్ కె.శర్మ, డాక్టర్ పార్వతి దేవి, డాక్టర్ ఫామీద డాక్టర్ వింధ్యావాసిని, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శవాసప్ప తాత స్వామి ఉరుసు

విషాలాంధ్ర – తుగ్గలి: మండల పరిధిలోని చెన్నంపల్లి గ్రామంలో శనివారము శవాసప్ప తాత స్వామి ఉరుసు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. చెన్నంపల్లి గ్రామ సమీపంలోనే ఎంతో చరిత్ర గల కోట వద్ద కొన్ని సంవత్సరాల నుండి శవాసప్ప తాత ఉరుసు ను భక్తులు నిర్వహిస్తూ ఉన్నారు.ఈ సందర్భంగా శనివారం వేలాదిమంది భక్తులు శవసప్ప తాత స్వామి దర్గాను దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. అలాగే భక్తులు దర్గా ఆవరణంలో కందూరు నిర్వహించారు. మాజీ జడ్పీ చైర్మన్ బత్తిన వెంకటరాముడు, మాజీ జెడ్పి కోఆప్షన్ సభ్యులు నబి రసూల్,మాజీ ఎంపీపీ కొమ్ము వెంకటేష్, సర్పంచ్ సలహాదారుడు వెంకటపతి, నీటి సంఘం అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, స్థానిక టిడిపి నాయకులు మా భాష, రాజేంద్ర గౌడ్, అక్బర్ బాషా, రామయ్య, కోటేష్ గౌడు, వైఎస్ఆర్సిపి నాయకులు వెంకటరామిరెడ్డి, రాళ్ల సుంకన్న, రంజాన్, ఏపీఎస్పీ ఎస్పై ఆలీ బాష, గ్రామ ప్రజలు తదితరులు దర్గాను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా దర్గా నిర్వాహకుడు హుస్సేన్ పీరా భక్తులకు కావలసిన మౌలిక వసతులను ఏర్పాటు చేశారు.

ఓటు హక్కు అవగాహనపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర – కర్నూలు ఎడ్యుకేషన్: ఓటుహక్కును కలిగి ఉండటంతోపాటు దాన్ని సద్వినియోగం చేసుకోవడం ప్రతిఒక్క పౌరుడి కర్తవ్యమని రాయలసీమ విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సులర్ ఆచార్య ఎన్‌టీకే నాయక్ అభిప్రాయ పడ్డారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా వర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగంవారు నిర్వహించిన ర్యాలీని ఆచార్య ఎన్‌టీకే నాయక్ ప్రారంభించి ప్రసంగించారు. భారత ఎన్నికల సంఘం ఏర్పాటై నేటికి 75 ఏళ్లు పూర్తయిందన్నారు. దేశంలో నిష్పాక్షికంగా ఎన్నికలు నిర్వహించడంలో ఎన్నికలసంఘం పాత్ర కొనియాడదగినదన్నారు. విద్యార్థులుకూడా తప్పనిసరిగా ఓటుహక్కుకు దరఖాస్తుచేసుకొని ఎన్నికల్లో ఓటుహక్కును వినియోగించుకున్నపుడే సమర్ధవంతమైన నాయకత్వం దేశానికి లభిస్తుందన్నారు. ఎన్నికల నిర్వహణకు ఎన్నికలసంఘం చేపడుతున్న చర్యలను ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లతోపాటు విద్యార్థులు ప్రజలకు అవగాహన కల్పించాలని వీసీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ ఇంజినీరింగ్ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ వై.హరిప్రసాదరెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ వెంకటరత్నం, డాక్టర్ విజయుడు, డాక్టర్ నాగచంద్రుడు, శివప్రసాద రెడ్డితోపాటు వివిధ విభాగాల ఆచార్యులు, అధ్యాపకులు పాల్గొన్నారు.